**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 23 ఆగష్టు, 2022.

## విద్యార్థుల అరెస్టుకు ఖండన

న్యాయసమ్మతమైన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాపితంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. అరెస్టు చేసినవారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

తరగతుల విలీనం నిలుపుదల చేయాలని, పాఠ్యపుస్తకాలు తక్షణమే అందించాలని, మెస్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని తదితర సమస్యలపై పలు విద్యార్థిసంఘాలు రాష్ట్రవ్యాపితంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. సమస్యలు పరిష్కరించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్బంధం ప్రయోగించి వివిధ జిల్లాల్లో ముందస్తు అరెస్టులు చేయడం గర్హనీయం. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కృష్ణా జిల్లా కార్యదర్శి పవన్‌ను పోలీసులు స్పృహతప్పేదాకా పిడిగుద్దులు గుద్దిన ఫలితంగా ఆసుపత్రిపాలయ్యారు.

ఈ సందర్భంగా విజయవాడలో అరెస్టయినవారిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్, అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రవిచంద్ర, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సాయి, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఎల్.రాజశేఖర్, పిడిఎస్ఓ ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు భాను, ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు యం.సోమేశ్వరరావు, సిహెచ్.వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా విద్యార్థి సంఘాలతో చర్చించి న్యాయసమ్మతమైన వారి సమస్యల్ని పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి